News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :246 | ఖమ్మం | శుక్రవారం, అక్టోబర్ 9, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## దేశం 5జీ-రీచ్‌అవుట్ భవిష్యత్తు వైపు పయనిస్తోంది



- టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకే 'డిజిటల్ ఇండియా'
- డిజిటల్ ఇండియా అనేది టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తెచ్చే దిశగా జరిగిన ప్రయత్నమే
- ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో మోదీ ప్రసంగించారు.
- "డిజిటల్ అంతరం రూపంలో దేశం పెద్ద సవాలును ఎదుర్కొంటోంది
- గత 10-12 ఏళ్లుగా మొబైల్ ఫోన్ ఆధునిక సమాచార సాధనంగానే కాకుండా, సుపరిపాలనకు ఒక ముఖ్య సాధనంగా కూడా ఆవిర్భవించింది
- మొబైల్ ఫోన్ డిజిటల్ ఇండియా దార్శనికతకు కేంద్ర బిందువు

# ఓటమి భయంతోనే

# బీజేపీ కుట్ర

- ఓటు హక్కు ఉన్నవారు, ఓటు చోరీకి గురైన వారు అంటూ దేశాన్ని రెండు వర్గాలుగా విభజించారు
- ఓటమి భయంతో పేదల ఓట్లు తొలగించేందుకు బీజేపీ కుట్ర అంటూ రేవంత్ ఫైర్
- ఢిల్లీలో ఇండియా కూటమి నిరసనలో పాల్గొన్న సీఎం రేవంత్
- ప్రపంచంలోనే అతిపెద్ద ఓటు హక్కు హరణకు బీజేపీ ప్లాన్ అంటూ ఆరోపణలు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్
- ఓట్లు తీసేస్తే రేపు రిజర్వేషన్లు కూడా తీసేస్తారని హెచ్చరిక
- గల్లీ నుంచి దిల్లీ వరకూ పోరాటం
- ఎలక్షన్ కమిషన్‌ను సైమన్ కమిషన్‌లా ఉపయోగించేందుకు మోదీ ప్రయత్నం



హైదరాబాద్

ఓటమి భయంతోనే బీజేపీ దేశంలోని పేదల ఓటు హక్కును హరించాలని కుట్ర చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పేదలు, దళితులు, గిరిజనులు, ఓబీసీలు, మైనారిటీలు బీజేపీకి వ్యతిరేకంగా మారడంతో ఆ పార్టీ భయపడుతోందని, అందుకే వారి ఓట్లను దొంగిలించాలని చూస్తోం దని ఆయన ధ్వజమెత్తారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఇండియా కూటమి చేపట్టిన నిరసనలో రేవంత్ రెడ్డి వరుసగా రెండో రోజు పాల్గొన్నారు. గురువారం రాజ్‌ఘాట్ వద్ద లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర ఇండియా కూటమి నేతలతో కలిసి ఆయన ధర్నాలో కూర్చున్నారు. ఈ సందర్భంగా సీఎం కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో రేవంత్ రెడ్డి బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచు కుపడ్డారు. "మతం, కులం, ప్రాంతం, భాష పేరుతో భారతీయులను విభజించడానికి బీజేపీ ప్రయత్నించింది. ప్రతిపక్షాలను బలహీనపరి చేందుకు, సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేసింది. ఇప్పుడు ఓటమి ఖాయమని తేలడంతో ఓటు హక్కు ఉన్నవారు, ఓటు చోరీకి గురైన వారు అంటూ వివరాలు 2లో..

## నవంబరు 9న

## తుది జాబితా



- ఓటరు దరఖాస్తులు, తొలగింపుల గణాంకాల వెల్లడి
- ఫారం-7లపై ఎస్ఈవో క్లారిటీ
- హైదరాబాద్‌లో ఇటీవల భారీగా నకిలీ ఫారం-7లు లభ్యమవడం కలకలం
- తెలంగాణలో కొత్తగా ఓటు కోసం 4,88,417 మంది దరఖాస్తు
- ఓటు తొలగింపు కోసం 24,323 ఫారం-7లు అందాయి



## చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతాం

- సీఈసీ రాజీనామా చేయాల్సిందే'
- మోదీ, షాకు సద్బుద్ధి కలగాలని రాజ్‌ఘాట్ వద్ద ఇండీ నేతల ప్రార్థనలు
- రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించిన ఇండీ కూటమి నేతలు
- కన్నాట్‌ప్లేస్ నుంచి రాజ్‌ఘాట్‌కు ర్యాలీగా చేరుకున్న ఇండీ కూటమి నేతలు
- మోదీ, అమిత్ షాకు సద్బుద్ధి కలగాలని రాజ్‌ఘాట్ వద్ద నేతల ప్రార్థనలు



## సీఈసీ, కమిషనర్ల నియామకాలు రద్దు చేయాలి.. సుప్రీంకోర్టులో పిటిషన్

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్
- ఇద్దరు కమిషనర్ల నియామకం, 2023 చట్టంపైనా పిటిషన్‌లో అభ్యంతరం
- సెలక్షన్ కమిటీ నుంచి సీజేఐని తొలగించడాన్ని ప్రశ్నించిన పిటిషనర్
- సీఈసీ రాజీనామా కోరుతూ దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలు

# దేశంలో ప్రజాస్వామ్య

# పరిరక్షణే ధ్యేయం

- హైదరాబాద్‌లో ఇండీ కూటమి 'చలో లోక్‌భవన్' ఉద్రిక్తం
- మంత్రులను అరెస్ట్ చేసి పంజాగుట్ట పీఎస్‌కు తరలింపు
- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆందోళనలు కొనసాగిస్తాం: మహేశ్ గౌడ్
- ఇంత పెద్ద ఎత్తున వ్యతిరేకత వస్తున్నా కూడా పదవిలో కొనసాగడం సరికాదు
- తక్షణమే ఆయన స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని డిమాండ్



హైదరాబాద్

హైదరాబాద్‌లో 'సేవ్ డెమోక్రసీ' పేరుతో ఇండీ కూటమి ఆధ్వ ర్యంలో చేపట్టిన చలో లోక్ భవన్ ఉద్రిక్తంగా మారింది. నెక్లెస్ రోడ్ నుంచి లోక్ భవన్ వరకు భారీ ప్రదర్శనగా ఇండీ కూటమి ప్రతినిధు లు ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, వామపక్ష పార్టీ నేతలు ఈ ప్రదర్శనలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా 'సేవ్ డెమోక్రసీ' పేరుతో ఇండీ కూటమి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేపట్టిన 'చలో లోక్‌భవన్' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు వివరాలు 2లో..




## జూరాల కాలువకు నీరొదిలిన

# రైతులపై కేసు

- 14 మంది అన్నదాతలపై ఎఫ్ఐఆర్
- జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువ నుంచి బలవంతంగా నీటిని విడుదల చేసిన రైతులపై కేసు
- ప్రాజెక్టు డీఈఈ ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ దాఖలైంది

హైదరాబాద్

జూరాల ఎడమగట్టు కాలువ నుంచి నీటిని విడుదల చేసుకున్న రైతులపై అమరచింత పోలీసులు కేసు నమోదు చేశారు. జూరాల ప్రాజెక్టు అధికారుల ఫిర్యాదుతో 14 మంది రైతులపై ఎఫ్?ఐఆర్ దాఖలు చేశారు. పంటలు ఎండుతున్నందున కాలువలకు నీటిని విడుదల చేయాలంటూ గత నెలలో స్థానిక గ్రామాల రైతులు ఆందోళన నిర్వహించారు. వివరాలు 2లో..



## సుప్రీంకోర్టు క్షమాగుణం వల్లే దేశంలో నేరాలు

- జస్టిస్ దీపాంకర్ దత్తా
- దేశంలో పెరిగిపోతున్న నేరాల గురించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- గతంలో హత్య కేసుల్లో శిక్షలు 'అరుదైన వాటిలో అత్యంత అరుదైన' సిద్ధాంతం ఆధారంగా ఉండేది
- 'క్షమా గుణానికి ఎక్కడో ఒక చోట ఎండ్ కార్డ్ పడాలి

## వచ్చేది మరో ఎండాకాలమే!

- రాష్ట్రంలో రానున్న రోజుల వాతావరణంపై ఐఎండీ అలర్ట్
- ప్రస్తుతం రాష్ట్రంలో వేసవిని తలపించేలా ఎండలు
- తెలంగాణ నుంచి నైరుతి రుతుపనాలు నిష్క్రమిస్తాయి
- రానున్న 2 నెలల్లో ఎల్‌నినో ప్రభావం తీవ్రం
- వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్‌రావు



# జూరాల కాలువకు నీరొదిలిన రైతులపై కేసు

-మొదటిపేజీ తరువాయి

అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో సెప్టెంబర్ 19న ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్? ధ్వంసం చేసి బలవంతంగా నీటిని విడుదల చేసుకున్నారు. దీంతో ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడంతో పాటు అధికారుల విధులకు ఆటంకం కలిగించారంటూ ప్రాజెక్ట్? నీటి పారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సమీవుల్లా అమరచింత ఠాణాలో ఫిర్యాదు చేశారు.




**కారకులపై చర్యలు తీసుకోవాలి**

ఆరేపల్లి, మూలమల్ల, క్యాతెపల్లి తదితర గ్రామాల రైతులు భారీగా గుమిగూడి జూరాల ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్ యాక్సెస్ డోర్లు, సెక్యూరిటీ ఫాస్టెనింగ్‌లు సైతం పగులగొట్టినట్లు డీఈఈ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కంట్రోల్ యూనిట్‌లోకి అనుమతి లేకుండా చొరబడి లెఫ్ట్ కెనాల్ గేట్లను బలవంతంగా ఎత్తి, నీటిని విడుదల చేయడంతో దాని స్క్రూరాడ్లు వంగిపోయినట్లు తెలిపారు. ప్రజా ఆస్తులను ధ్వంసం చేసినందుకు కారకులపై తగిన చర్యలు తీసుకోవాలని డీఈఈ తన ఫిర్యాదులో వెల్లడించారు. ఈ మేరకు ప్రాపర్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు అమరచింత ఎస్సై పార్వతి తెలిపారు. అలాగే జూరాల ప్రాజెక్టు నుంచి నీరు వదలాలంటూ సెప్టెంబర్ 21న నిరసన చేపట్టిన బీఆర్?ఎస్, బీజేపీ నేతల పైన కూడా కేసులు నమోదయ్యాయి.

**రైతులపై కేసులు పెట్టడం పరిపాటిగా మారింది**

రైతులపై కేసులు నమోదు చేయడాన్ని బీఆర్?ఎస్? నేత హరీశ్?రావు తీవ్రంగా తప్పుబట్టారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్? ఖాతాలో పోస్ట్? చేశారు. కాంగ్రెస్? పాలనలో అన్నదాతల చేతులకు బేడీలు వేయడం, కేసులు పెట్టడం పరిపాటిగా మారడం సిగ్గుచేటని విమర్శించారు. ఇలా కేసులు పెట్టించడం ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. అధికార నేతల చేతగానితనం వల్లే ఈరోజు రాష్ట్రంలో పంటలకు నీళ్లు అందక ఎండిపోతున్న దుస్థితి నెలకొందని ఆయన ఆరోపించారు.

**తప్పు ప్రభుత్వానిదైతే, శిక్ష రైతులకా?**

కడుపు మండిన రైతన్న రోడ్డెక్కి నిలదీస్తే అక్రమ కేసులు బనాయిస్తారా? అంటూ హరీశ్?రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పోలీసులను ప్రయోగించి భయభ్రాంతులకు గురి చేయడం పాలకుల దుర్మార్గం, అన్యాయం అంటూ ధ్వజమెత్తారు. కృష్ణా నదిలో నీటి ప్రవాహాలు ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయకుండా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించిందని ఆరోపణలు చేశారు. నీళ్లను ఒడిసి పట్టకుండా రాష్ట్రానికి జల ద్రోహం చేసిందన్నారు. తప్పు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తే, శిక్ష రైతులు అనుభవించాలా అని నిలదీశారు.

**కేసులు వాపస్ తీసుకోవాలి**

రాష్ట్రవ్యాప్తంగా సాగునీరు, కరెంట్ లేక రైతులు ఆందోళనలు చేస్తుంటే పరిష్కరించాల్సింది పోయి అక్రమ కేసులు పెడతారా అంటూ పాలక నేతలపై హరీశ్?రావు మండిపడ్డారు. ఇది ప్రజా పాలనా? లేక ప్రజా పీడనా అంటూ దుయ్యబట్టారు. రైతులపై పెట్టిన కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. రైతు వ్యతిరేక చర్యలు ఇలాగే కొనసాగిస్తే, పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హరీశ్?రావు హెచ్చరించారు.

# నవంబరు 9న తుది జాబితా

**హైదరాబాద్:** తెలంగాణ వ్యాప్తంగా కొత్తగా ఓటు కోసం 4,88,417 మంది, ఎన్ఆర్ఐలు 6వేల మంది దరఖాస్తు చేసుకున్నారని సీఈవో కార్యాలయం తెలిపింది. చిరునామా, ఇతర వివరాల మార్పు కోసం 5,04,782 దరఖాస్తు చేసుకున్నారని ప్రకటించింది. ఓటు తొలగింపు కోసం 24,323 ఫారం-7లు అందాయని పేర్కొంది. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు నిన్నటితో ముగిసింది. నవంబరు 5 వరకు దరఖాస్తులను పరిష్కరించి.. నవంబరు 9న తుది జాబితాలో ప్రచురిస్తారు.

హైదరాబాద్ జిల్లాలో ఓటు తొలగింపు కోసం 6,335 ఫామ్-7లు వచ్చినట్లు సీఈవో కార్యాలయం ప్రకటించింది. నగరంలో భారీగా బోగస్ ఫామ్‌లు దరఖాస్తు చేశారని కొన్ని రోజులుగా రాజకీయ వివాదం కొనసాగుతోంది. వివాదం నెలకొన్న ముషీరాబాద్ నియోజకవర్గంలో 151 ఫామ్-7లు రాగా... అందులో 87 తొలగించినట్లు సీఈవో కార్యాలయం తెలిపింది. గోషామహల్‌లో 222 దరఖాస్తులు రాగా 87 తొలగించారు. హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో కలిపి 6,335 ఫామ్-7లు అందగా.. ఇప్పటి వరకు 2,066 తొలగించారు. మరోవైపు కొత్తగా ఓటు నమోదు కోసం రాష్ట్రంలో అత్యధిక ఫామ్-6లు హైదరాబాద్ జిల్లాలోనే వచ్చినట్లు సీఈవో కార్యాలయం వెల్లడించింది.

ఇటీవల హైదరాబాద్ జిల్లాలో ఓటు తొలగింపు కోసం అందించే ఫారం-7ల బోగస్ పత్రాల కట్టలు లభ్యమవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపింది. అయితే ఇవాళ రాష్ట్ర ఎన్నికల కార్యాలయం (ఎస్?ఈవో) రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ఫారం-7లపై స్పష్టతనిచ్చింది. ఇందులో భాగంగా హైదరాబాద్ జిల్లా పరిధిలోని 15 నియోజకవర్గాల నుంచి 6,335 ఫారం-7లు వచ్చినట్లు ఎస్ఈవో ప్రకటించింది. ముషీరాబాద్ నియోజకవర్గంలో 151 ఫారం-7లుగా రాగా, అందులో 87 తొలగించినట్లు తెలిపింది. గోషామహల్‌లో 222 ఫారం-7లకు గానూ 87 తొలగించినట్లు ఎన్నికల కార్యాలయం స్పష్టం చేసింది.



**ఓటు కోసం 4,127 ఎన్ఆర్ఐల దరఖాస్తులు**

హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 6,335 ఫారం-7లు అందగా, ఇప్పటి వరకు 2,066 తొలగించారు. మరోవైపు రాష్ట్రంలో కొత్తగా ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన ఫారం-6లు అత్యధికంగా హైదరాబాద్ జిల్లా నుంచే వచ్చినట్లు ఎస్?ఈవో వెల్లడించింది. ఈ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో కొత్త ఓటు కోసం మొత్తంగా 1,93,135 దరఖాస్తులు రాగా, అందులో ఇప్పటి వరకు 29,226 అప్లికేషన్లను ఆమోదించింది. ఈ ప్రాంతం నుంచి 4,127 ఎన్ఆర్ఐలు కూడా కొత్త ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఎస్?ఈవో వెల్లడించింది. దీంతో పాటు? జిల్లా పరిధిలో అడ్రస్, ఇతర వివరాల మార్పు కోసం 1,44,495 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపింది.

**నవంబరు 9న తుది జాబితా**

ఇక రంగారెడ్డి జిల్లాలో 74,375 ఫారం-6లు, 2,223 ఫారం-7లు, 68,002 ఫారం-8లు అందాయి. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో కొత్త ఓటు కోసం 64,167, ఎన్ఆర్ఐల నుంచి 561, ఓటు తొలగింపు కోసం 1,749, వివరాల మార్పు కోసం 65,376 అప్లికేషన్లు వచ్చినట్లు రాష్ట్ర ఎన్నికల కార్యాలయం వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 4,88,417 ఫారం-6లు, ఎన్ఆర్ఐల నుంచి 6,270, ఓటు తొలగింపు కోసం 24,323 ఫారం-7లు, వివరాల మార్పు కోసం 5,04,782 ఫారం-8లు వచ్చినట్లు తెలిపింది. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు బుధవారంతో ముగియగా, నవంబర్ 5 వరకు దరఖాస్తులను పరిష్కరించి నవంబరు 9న తుది జాబితాలో ప్రచురిస్తారు.

# వచ్చేది మరో ఎండాకాలమే!

రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. సాధారణం కన్నా 3 నుంచి 5 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. దీంతో ఉక్కపోత వాతావరణం నెలకొని జనం అసౌకర్యానికి గురవుతున్నారు. రాబోయే రోజుల్లో వాతావరణ పరిస్థితులు ఈ విధంగానే కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు. అలాగే తెలంగాణ నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రారంభమైందన్నారు. ఇవాళ ఉత్తర, మధ్య తెలంగాణ నుంచి నిష్క్రమించిన నైరుతి రుతుపవనాలు, రేపటికల్లా పూర్తిస్థాయిలో తిరోగమనమవుతాయని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం బలమైన అల్పపీడనాలు ఉన్నప్పుడు తప్పిస్తే, మిగితా సమయాల్లో వర్షాలు కురవలేదు. ఎండలు, ఉక్కపోత పెరిగాయి. రానున్న 2 నెలల్లో ఎల్?నినో ప్రభావం మరింత తీవ్రంగా మారనుంది. ఇందులో భాగంగా ఇప్పటి నుంచే సాధారణం కన్నా 3 నుంచి 5 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం ఉంటుంది. అయితే ప్రస్తుతానికి ఉమ్మడి జిల్లాలైన ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్‌లో 35 నుంచి 36 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇవి సాధారణం కన్నా 4 డిగ్రీలు ఎక్కువ. సాధారణంగా నవంబర్, డిసెంబర్‌లో చలికాలం కారణంగా వాతావరణం చల్లబడుతుంది. అయితే ఈసారి ఎల్‌నినో వల్ల శీతాకాలంలోనూ సాధారణం కన్నా 3 నుంచి 4 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగానే కొనసాగే అవకాశాలున్నాయి.




దీనివల్ల ఈ ఏడాది చలి తక్కువగానే ఉంటుంది. మరో రెండు నెలల దాకా ఎల్‌నినో ప్రభావం బలంగా ఉండనుందని అంతర్జాతీయ వాతావరణ సంస్థలు చెబుతున్నాయి. క్రమంగా 6 నెలల నుంచి ఎలా పెరుగుతూ వచ్చిందో, తగ్గడానికి కూడా అలాగే ఎక్కువ సమయం తీసుకునే అవకాశం ఉంది. సాధారణంగా రుతుపవనాల సమయాల్లో గాల్లో తేమ ఎక్కువగా ఉండటం వల్ల ఉక్కపోతగా అనిపిస్తుంది. దీనికి ఈసారి అధిక ఉష్ణోగ్రతలు తోడవ్వడంతో మరింత తీవ్రంగా మారి ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

సెప్టెంబరు 19 నుంచే దేశంలో నైరుతి రుతుపవనాలు తిరుగుముఖం పట్టాయి. ముఖ్యంగా ఉత్తర రాష్ట్రాల నుంచి నిష్క్రమిస్తూ ఇవాళ మన రాష్ట్రంలో తిరోగమనం అవుతున్నట్లు తెలుస్తోంది.

రానున్న 4 నుంచి 5 రోజుల వరకు ఎలాంటి వర్ష సూచన కనిపించడం లేదు. తేమ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సాయంత్రం వేళ మేఘావృత్తమై తేలిక పాటి జల్లులు మాత్రమే కురిసే అవకాశం ఉంటుంది. ఇక నైరుతి రుతుపవనాలు పూర్తి స్థాయిలో నిష్క్రమించిన తర్వాత ఈశాన్య రుతుపవనాలు ప్రవేశిస్తాయి. అయితే ఈ రుతుపవనాల ద్వారా ప్రధానంగా తూర్పు కోస్తా ప్రాంతాల్లో తప్పితే మన రాష్ట్రంలో పెద్దగా వానలు పడే అవకాశం ఉండదు. ఒకవేళ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి వర్షాలు కురిసే అవకాశం ఉన్నా, 7 రోజుల ముందే ప్రకటిస్తాం.

## ఓటమి భయంతోనే బీజేపీ కుట్ర



-మొదటిపేజీ తరువాయి

దేశాన్ని రెండు వర్గాలుగా విభజిస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. సుమారు 13 కోట్ల మంది పౌరుల ఓట్లను తొలగిస్తే, అది ప్రపంచంలోనే అతిపెద్ద ఓటు హక్కు హరణ ప్రక్రియ అవుతుందని రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. "1952 నుంచి జరిగిన ప్రతి ఎన్నికలో ఓటర్ల సంఖ్య పెరిగింది. కానీ ఇప్పుడు, రాబోయే ఎన్నికల్లో దేశంలో మొత్తం ఓటర్ల సంఖ్య తగ్గే విచిత్రమైన పరిస్థితిని సృష్టిస్తున్నారు. అయితే, దీనికి భారత ప్రజలు అంగీకరించరు," అని ఆయన స్పష్టం చేశారు. ఈ పోరాటం కేవలం కాంగ్రెస్ లేదా ఇండియా కూటమిది మాత్రమే కాదని, దేశ భవిష్యత్తుకు సంబంధించినదని ఆయన అన్నారు. బ్రిటిష్ వారి 'విభజించు-పాలించు' ఎత్తుగడలతో ప్రధాని మోదీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆరోపించారు. "ఈ రోజు ప్రజల ఓట్లను చట్టవిరుద్ధంగా లాక్కుంటే, రేపు వారి రిజర్వేషన్లు, ప్రాథమిక హక్కులను కూడా లాక్కుంటారు. బీజేపీ వెంటనే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, ప్రతి పౌరుడి ఓటు హక్కును పునరుద్ధరించాలి. లేదంటే ఆ పార్టీ భారత రాజకీయ చరిత్రలో చెత్తబుట్టలో కలిసిపోతుంది," అని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

ప్రధాని నరేంద్ర మోదీ ఎలక్షన్ కమిషన్‌ను సైమన్ కమిషన్‌లాగా ఉపయోగించే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఆనాడు భగత్ సింగ్ పోరాటం చేస్తే, ఈనాడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ పేద ప్రజల తరఫున ఉద్యమం చేస్తున్నారని కొనియాడారు. సర్? వివాదం నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో మూడు రోజులుగా దిల్లీ దద్దరిల్లుతోంది. గురువారం కూడా విపక్ష ఎంపీలు భారీ నిరసనలు చేపట్టారు. రాహుల్ గాంధీతో పాటు రేవంత్ రెడ్డి నిరసనలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

**అవేవీ చెల్లవని ఇప్పుడు ఈసీని ప్రయోగిస్తున్నారు**

ఇది కాంగ్రెస్ సమస్య కాదని, దేశ ప్రజలు సమస్య అని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ సమస్యకు కారణమైన సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, నరేంద్ర మోదీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మతం, భాష, ప్రాంతాల పేరు మీద చిచ్చురేపి ఎన్నికల్లో నెగ్గడానికి ఇన్ని రోజులు ప్రయత్నం చేశారని విమర్శించారు. ఆ తర్వాత ఈడీ, సీబీఐ, కేంద్ర ప్రభుత్వం విచారణ సంస్థల చేత ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నం చేసిందని, ఇకపై రాబోయే ఎన్నికల్లో ఈ ప్రయోగాలు ఏవీ చెల్లవని, ఇప్పుడు ఈసీని ప్రయోగిస్తున్నారని సీఎం విమర్శించారు. "ఇది కాంగ్రెస్ సమస్య కాదు. దేశ ప్రజల సమస్య. ఈ సమస్యకు కారణమైన సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి. ప్రధాని నరేంద్ర మోదీ చర్యలు తీసుకోవాలి. గల్లీ నుంచి దిల్లీ వరకూ ప్రజలు నరేంద్ర మోదీకి వ్యతిరేఖంగా పోరాటం చేస్తున్నారు"

**గల్లీ నుంచి దిల్లీ వరకూ పోరాటం**

వచ్చే ఎన్నికల్లో గెలవడానికి ఎస్ఐఆర్?తో 13 కోట్ల ఓట్లు తొలగించడం ద్వారా కేంద్రంలో అధికారం చేపట్టాలని కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని రేవంత్? రెడ్డి విమర్శించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను ఉపయోగించి పేద ప్రజల ఓట్లు తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ దేశంలో 13 కోట్ల ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చి అత్యంత ప్రమాదకరమైన రాజకీయ ఎత్తుగడను ప్రధాని నరేంద్ర మోదీ ప్రయోగిస్తున్నారని అన్నారు. అందుకే గల్లీ నుంచి దిల్లీ వరకూ ప్రజలు నరేంద్ర మోదీకి వ్యతిరేఖంగా పోరాటం చేస్తున్నారని స్పష్టం చేశారు.

## దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయం

-మొదటిపేజీ తరువాయి

దారి తీసింది. నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నుంచి లోక్ భవన్ వరకు కూటమి నేతలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అజారుద్దీన్, శ్రీధర్ బాబు, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తదితర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు.



**పంజాగుట్ట పీఎస్‌కు తరలింపు**

ఇండీ కూటమి ఆధ్వర్యంలో తలపెట్టిన ర్యాలీ లోక్‌భవన్ వద్దకు చేరుకునే సరికి భద్రతా కారణాల దృష్ట్యా పోలీసులు అప్రమత్తమయ్యారు. బారికేడ్లను ఏర్పాటు చేసి నేతలను ముందుకు వెళ్లకుండా నిలువరించారు. దీంతో పోలీసులకు, ఇండీ కూటమి నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అక్కడ కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో మంత్రులు పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, వేం నరేందర్ రెడ్డి లోక్ భవన్ ఎదుట నడిరోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో మంత్రులను అదుపులోకి తీసుకుని డీసీఎంలోకి ఎక్కించి పంజాగుట్ట పీఎస్‌కు తరలించారు.

"దేశవ్యాప్తంగా ఓటు హక్కును కాపాడుకోవడానికి ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. రాహుల్ గాంధీ చేస్తున్న నిరసనకు మాతో పాటు దేశంలోని ప్రజలు మద్దతు తెలుపుతున్నారు. వెంటనే బీజేపీ స్పందించి ఓటు హక్కును కోల్పోకుండా తగిన చర్యలు తీసుకోవాలి. సీఈసీ జ్ఞానేశ్ కుమార్?తో రాజీనామా చేయించాలని డిమాండ్ చేస్తున్నాం" మంత్రుల అరెస్ట్‌తో లోక్‌భవన్ ప్రాంగణం మరింత ఉద్రిక్తంగా మారింది. రాజ్యాంగబద్ధమైన సంస్థలను కేంద్రం నిర్వీర్యం చేస్తోందని, ప్రశ్నించే గొంతులను పోలీసులతో నొక్కేయాలని చూస్తోందని అరెస్ట్? అయిన నాయకులు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆందోళనలు కొనసాగిస్తాం: మహేశ్ గౌడ్**

పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వైఖరిని తప్పుబట్టారు. ఇంత పెద్ద ఎత్తున వ్యతిరేకత వస్తున్నా కూడా పదవిలో కొనసాగడం సరికాదన్నారు. తక్షణమే ఆయన స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేసే పరిస్థితుల్లో కేంద్ర ఎన్నికల సంఘం లేదని ఆరోపించారు. ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని.. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగేలా పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. దిల్లీలో రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ సహా ఇండియా కూటమి నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనను రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఖండించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ ఆందోళనలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# ఎన్టీఆర్ కాలనీ ఖబర్స్తాన్ స్థలం సమస్యకు పరిష్కారం చూపాలి



సత్తుపల్లి: ఎన్టీఆర్ కాలనీలోని ఖబర్స్తాన్ స్థలానికి సంబంధించిన సమస్యను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు డీఎఫ్ఓను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.డి. కమల్ పాషా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.
ఎన్టీఆర్ కాలనీ ఖబర్స్తాన్ స్థలానికి సంబంధించిన సమస్యను తక్షణమే పరిశీలించి, ముస్లిం మైనారిటీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తగిన పరిష్కారం చూపాలని డీఎఫ్ఓను కోరారు.ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరంతరం కృషి చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు.
ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ శరత్, 4వ వార్డు కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలి, 9వ వార్డు కౌన్సిలర్ జగన్నాథం శ్రీను, మజీద్ కమిటీ సభ్యులు డాక్టర్ ముజ్జు, జెన్నీ, ఎల్ఐసీ జానీ తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిపాక యాదవ సంఘం భవనానికి రూ.5 లక్షల నిధులు.

- ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 8.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో పెండింగ్‌లో ఉన్న యాదవ సంఘం భవన నిర్మాణ పనులకు రూ.5 లక్షల నిధులు మంజూరయ్యాయి.
భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు మంజూరైనట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మామిడి సత్తిరెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో నిధులను కాంట్రాక్టర్ గంట మురళికి అందజేసి పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ సందీప్ రెడ్డి, జక్కుల ముత్యాలు, జక్కుల రాజమణి, జడిగే సబిత తదితరులు పాల్గొన్నారు.
యాదవ సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంపై గ్రామస్తులు, యాదవ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ జెడ్పిటిసి ముధం శ్రీను ను, పరమర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్,



అక్టోబర్ 08 సీ కే న్యూస్ చేగుంట:చేగుంట మండలం పెద్దశివనూర్ గ్రామంలోనీ చేగుంట మండల్ బిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి ముద్దం శ్రీనివాస్ తండ్రి, మరణించిన విషయం తెలుసుకునీ వారిని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు పట్నం తానీషా, సిద్దు పాల్గొన్నారు.

## టీబీ రహిత గ్రామాలకు అవార్డులు.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.




ప్రధానమంత్రి టీబీ రహిత భారత్ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లాలో క్షయవ్యాధి నిర్మూలనకు వైద్య ఆరోగ్యశాఖ చేపడుతున్న కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. 2024, 2025 సంవత్సరాల్లో ఒక్క టీబీ కేసు కూడా నమోదు కాని అనంతసాగర్, పందిళ్లపల్లి, కోదుమూరు, రేపల్లెవాడ గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా గుర్తించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లకు ప్రత్యేక అవార్డులను అందజేసి అధికారులు అభినందించారు. ఖమ్మం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వేణుమాధవ్, జిల్లా క్షయవ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ నివేదిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో టీబీపై ప్రజలకు అవగాహన కల్పించడం, వ్యాధి లక్షణాలు ఉన్న వారిని సకాలంలో గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించడం, వ్యాధి నిర్ధారణ అయిన వారికి పూర్తిస్థాయిలో చికిత్స అందించడం ద్వారా టీబీ నిర్మూలన సాధ్యమవుతుందని తెలిపారు.
2024--2025 సంవత్సరాల్లో తమ గ్రామాల్లో ఒక్క టీబీ కేసు కూడా నమోదు కాకుండా టీబీ రహిత గ్రామాలుగా నిలిచిన అనంతసాగర్, పందిళ్లపల్లి, కోదుమూరు, రేపల్లెవాడ గ్రామాల సర్పంచ్‌లను ప్రత్యేకంగా అభినందించి అవార్డులు అందజేశారు.
టీబీ నిర్మూలన కోసం ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ప్రజలు సమన్వయంతో పనిచేసి ప్రధానమంత్రి టీబీ రహిత భారత్ కార్యక్రమం లక్ష్యాలను సాధించాలని అధికారులు,చింతకాని మండల వైద్యాధికారి.డాక్టర్ అల్తాఫ్ పిలుపునిచ్చారు.

# పట్టభద్రుల ఓటే కీలకం.. ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలి.

- తిరుమలాపురంలో పట్టభద్రుల ఓటర్ల నమోదుపై విస్తృత అవగాహన.
- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మంకెన రమేష్ పిలుపు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మంకెన రమేష్ పిలుపునిచ్చారు. చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో పట్టభద్రుల ఓటర్ల నమోదుపై గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా మంకెన రమేష్ మాట్లాడుతూ.. అర్హత కలిగిన పట్టభద్రులు ఫారం--18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని అర్హులైన గ్రాడ్యుయేట్లకు ఓటరు నమోదు ప్రక్రియ, దరఖాస్తు విధానంపై నాయకులు అవగాహన కల్పించారు. అర్హులైన ఒక్క పట్టభద్రుడు కూడా నమోదు ప్రక్రియకు దూరం కాకుండా చూడాలని కోరారు.లి
గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ.. 2023 కంటే ముందు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో ఇప్పటికే పలువురు అర్హులైన పట్టభద్రులతో దరఖాస్తులు చేయించినట్లు చెప్పారు. యువత ముందుకు వచ్చి గ్రామంలోని అర్హులైన గ్రాడ్యుయేట్లను గుర్తించి, వారి వివరాలతో ప్రత్యేక జాబితా రూపొందించాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించి, అర్హులైన వారందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.లి
బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గోగుల నరసింహారావు, మాజీ సర్పంచ్ బండి రమాదేవి--రామారావు మాట్లాడుతూ.. అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరు నమోదుకు ప్రోత్సహించేందుకు గ్రామస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.లి
ఈ కార్యక్రమంలో బండి సైదులు, సూర్నాకంటి నాగేశ్వరరావు, మడిపల్లి సైదులు, అయితం రమేష్, చింతల రామకృష్ణ, మరీదు రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ”

సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్: అంబేద్కర్ చౌక్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన
¬×జజ, ౖజజ పిలుపు మేరకు “దీూజఖ ణాౕ -- ఖీూ= ×చీణ×ూచీ ఇజుమీజ=¬జ్” కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈరోజు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కీసర్ పాషా గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి , మాజీ డిసిసి సాజిద్ ఖాన్ గారు, ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ ఇన్చార్జ్ బెజ్జంకి అనిల్ కుమార్ , జిల్లా కాంగ్రెస్ కార్యాలయ ఇన్చార్జ్ గౌలి సంజీవ్ కుమార్ , మాజీ మున్సిపల్ ఫ్లోర్ బండారి సతీష్ గారు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వివిధ విభాగాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.. బీజేపీ “ఓట్ చోరీ”కి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ , శ్రీమతి ప్రియాంక గాంధీ వాద్రా సీనియర్ నాయకులు మరియు ×చీణ×ూ కూటమి ఎంపీలపై జరిగిన దౌర్జన్యం, లాఠీచార్జ్‌ను నిరసిస్తూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉండేలా పారదర్శకతను నిర్ధారించాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రతిపక్షం లేవనెత్తుతున్న “ఓట్ చోరీ” ఆరోపణలపై సమగ్రంగా సమాధానాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే ఎన్నికల సంఘం విశ్వసనీయతను కాపాడేందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాజీ డిసిసి సాజిద్ ఖాన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా “ఓటు హక్కును కాపాడుదాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం రాజ్యాంగ విలువలను




కాపాడుదాం” అనే సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లామని అయన అన్నారు . ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు అర్హత ఉన్న ప్రతి ఒక్కరి ఓటు హక్కు కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్నికల కమిషన్ ది అయన ఆయన గుర్తు చేశారు
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభగాం అధ్యక్షురాలు అన్నపూర్ణ గారు, ఎస్సీ విభాగం అధ్యక్షులు పరమేశ్వర్ మైనారిటీ విభాగం అధ్యక్షులు సయ్యద్ షాహిద్ , యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చరణ్ గౌడ్ మున్సిపల్ కౌన్సిలర్లు జీశాన్ గారు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్ , సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మోతీరామ్, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీలు బండి దేవదాస్ చారి అత్తర్ అలీ మందాకిని , కాదె సంతోష్ , జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీ సిరాజుద్దీన్ , జిల్లా కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ మేకలజితేందర్ మావల గ్రామ సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్ మామల మండల అధ్యక్షులు కుదురుపాక సురేష్ గారు, బోర చేసే విభాగం అధ్యక్షులు పొట్ట అశోక్ మావల ఎస్ఐ విభాగం అధ్యక్షులు అక్షయ్ , వార్డు ప్రెసిడెంట్లు జగదీశ్వర్ రెడ్డి , ఫాహీమ్ షౌకాత్ , భూసం ప్రభాకర్ గారు, తుమ్మ ప్రకాష్ నా పేరు కాదు, దమ్మ కీర్తి సలీం దిల్షాద్ , అజర్, మోసిన్ , రాజశేఖర్ ,పట్టణ కాంగ్రెస్ కమిటీనాయకులు, మండల అధ్యక్షులు, ఫ్రంటల్ ఆర్గనైజేషన్ల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు దితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ‘చలో లోక్‌భవన్’ ర్యాలీ




సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్
పాల్గొన్న టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ దుర్గం శేఖర్ రాజ్‌భవన్ గేట్ వద్ద అరెస్ట్.. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలింపు
సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాటం కొనసాగిస్తాం: దుర్గం శేఖర్
హైదరాబాద్, అక్టోబర్ 8: ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయంటూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఇచ్చిన ‘సేవ్ డెమోక్రసీ’ పిలుపులో భాగంగా ‘చలో లోక్‌భవన్’ (రాజ్‌భవన్) ర్యాలీ నిర్వహించారు.
టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ ర్యాలీలో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, తెలంగాణ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ఇన్‌చార్జ్ సుభాష్ యక్కురా తదితరులతో కలిసి టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ దుర్గం శేఖర్ పాల్గొన్నారు.
నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ర్యాలీలో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, మాజీ క్రికెటర్, కాంగ్రెస్ నాయకుడు మొహమ్మద్ అజహరుద్దీన్, కావటి శ్రీహరి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ర్యాలీ రాజ్‌భవన్ వైపు సాగుతున్న సమయంలో పోలీసులు అడ్డుకుని, రాజ్‌భవన్ గేట్ వద్ద దుర్గం శేఖర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా దుర్గం శేఖర్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ పేరుతో నిజమైన ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో జరుగుతున్న మార్పులపై సమగ్ర వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ఇలాంటి చర్యల వల్ల ప్రజల్లో ఎన్నికల ప్రక్రియపై విశ్వాసం దెబ్బతినే ప్రమాదం ఉందని అన్నారు.దేశంలోని పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాల నుంచి పెద్ద సంఖ్యలో పేర్లు తొలగించారనే ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఓటర్ల హక్కులను పరిరక్షించాల్సిన ఎన్నికల సంఘం నిష్పాక్షికంగా, పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు.
ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతిపక్ష పార్టీలను సంప్రదించకుండా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని దుర్గం శేఖర్ విమర్శించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు.సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని దుర్గం శేఖర్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం, ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.

## త్రిశక్తి ఆలయానికి 55 కిలోల గంట విరాళం




సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 08:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం శ్రీ విద్యాపురంలోని హరిహర త్రిశక్తి క్షేత్రం త్రిశక్తి ఆలయానికి 55 కిలోల బరువైన గంటను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ఆరూరుయాదవ సంఘం అధ్యక్షులు కీసరబోయిన లింగయ్య యాదవ్ దంపతులు విరాళంగా అందజేశారు. అరూరు గ్రామానికి చెందిన లింగయ్య యాదవ్, అరుణ దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి సేవలో తమ కుటుంబ సభ్యులు పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని లింగయ్య యాదవ్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఆలయానికి 55 కిలోల గంటను సమర్పించడం ద్వారా భక్తి, ఆధ్యాత్మిక సేవలో భాగస్వాములైనందుకు వారు సంతోషం వ్యక్తం చేశారు. ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రాచీన ఆగమ సంప్రదాయాలను కాపాడేందుకు భక్తులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాల ద్వారా దేవాలయాలు పూర్వ వైభవాన్ని సంతరించుకుంటాయని పేర్కొన్నారు. నైవేద్య సమయంలో ఘంటానాదం వినే భక్తులకు అమ్మవారి అనుగ్రహంతో సర్వమంగళాలు కలగాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులతో పాటు అర్చక బృందం, ఆలయ నిర్వాహకులు, చిరంజీవి మణినందన్, కుమారి రిషిక తదితరులు పాల్గొన్నారు.

## కేదార్నాథ్ శివాలయం కమిటీ తరపున మాసం అనిల్ కి ఆత్మీయ సన్మానం



సికె.న్యూస్. బోత్ బోథ్ మండల కేంద్రం కి చెందిన మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మాసం అనిల్ కుమార్ ఇటీవలే జరిగిన ఆదిలాబాద్ రెడ్ క్రాస్ ఎన్నికలో బోథ్ నుండి ఎన్నికల బరిలో ఉంది బారి మెజార్టీ తో గెలిచి మెంబర్ గా ఎన్నిక అయినందుకు బోథ్ కేదార్నాథ్ శివాలయం కమిటీ తరపున ఆత్మీయ సన్మానం చేశారు ఈ సందర్భంగా పాలిక్ రమేష్ మాట్లాడుతూ బోథ్ చుట్టూ పరిధి లో తల్లి పేరు మీద సొసైటీ ఏర్పాటు చేసి ఎన్నో సేవలు చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటున్న మాసం అనిల్ కి ఎన్ని అవార్డు లు వచ్చాయి అని ఇలా ఎన్నికలో ఉండి భారీ మెజారిటీ తో గెలవడం బోథ్ కి గర్వకారణం అని తెలిపారు ఇలాగే నిరంతర సమాజ సేవలు చేయాలి అని తెలిపారు మాసం అనిల్ కుమార్ మాట్లాడుతూ విజయం కి సహరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని ఈ గెలుపు తో మరింత సేవ చేసే అదృష్టం దొరికింది అని ఎవరికి రక్తం అవసరశీ ఉన్న మరియు ప్రభుత్వ ఆసుపత్రి లో ఏడైన చిక్సిత కావాలి అన్న ముందు ఉంది సహాయం అందిస్తా అని తెలిపారు ఈ ప్రోత్సాహం సదా ఉండాలి అని కోరారు ఈ కార్యక్రమంలో లో కేదారనాథ్ ఆలయ కమిటీ సభ్యులు జయినూర్ నారాయణ,బొడ్డు మల్లేష్,తుమ్ గంగయ్య,చంపత్ పాటిల్,ఆడెపు నరేష్, వికాస్, నరేంశెట్టి ప్రకాష్

## సేవ్ డెమోక్రసీ నినాదంతో చలో లోక్‌భవన్‌లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 8.** యాదాద్రి భువనగిరి జిల్లా సేవ్ డెమోక్రసీ నినాదంతో ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన చలో లోక్‌భవన్ నిరసన కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన ర్యాలీ నిర్వహించారు. నెక్లెస్ రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్‌భవన్ వరకు ర్యాలీ కొనసాగింది. ౹ూజజ అధ్యక్షులు, మీూజ మహేష్ కుమార్ గౌడ్,ాూ×జజ సెక్రటరీ సచిన్ సావంత్, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇండియా కూటమి చేపట్టిన నిరసనలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి భాగస్వామ్యం అయ్యారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని సహదేవ్ గౌడ్ పట్టణ అధ్యక్షులు జానకి రాములు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు కే సి రెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి మరియు మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదరణ సేవా ఫౌండేషన్ లో అమరా జనార్దన రావు తిథి సందర్భంగా భోజనం వితరణ



**మధిర అక్టోబర్ 8(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర పట్టణం, సుశీల డిగ్రీ కాలేజీ రోడ్లో ఆదరణ సేవా ఫౌండేషన్ లో కీర్తిశేషులు అమరా జనార్ధనరావు తిథి సందర్భంగా వారి కుమారుడు అమరా శ్యాము వృద్ధులకు మతిస్థిమితం లేని పేదలకు భోజన వితరణ కార్యక్రమాన్ని చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన శ్యామ్ ప్రత్యేక ధన్యవాదాలు జనార్దన్ రావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు . ఈ కార్యక్రమంలో నాళ్ల శ్రీనివాస రావు, నాళ్ళ జీవన కృష్ణ, రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు, మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జి వి, మధిర ప్రెస్ క్లబ్ ప్రచార కార్యదర్శి అర్జున్, మధిర ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి మహంకాళి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## బికాష్ రంజన్ భట్టాచార్య నివాసంపై దాడిని ఖండించిన ఐలు

**ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 8.** యాదాద్రి భువనగిరి జిల్లా. (ూ×ాఖ) జాతీయ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది బికాష్ రంజన్ భట్టాచార్య కోల్‌కతాలోని నివాసంపై జరిగిన దాడిని ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకటరెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రధాన ఎన్నికల కమిషనర్ చర్యలు, ూ×= ప్రక్రియకు వ్యతిరేకంగా పోరాడుతున్న భట్టాచార్యను భయభ్రాంతులకు గురిచేసేందుకే ఈ దాడి జరిగిందని ఆయన ఆరోపించారు. దాడికి పాల్పడిన వారిని, ప్రేరేపించిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, ఘటనపై నిష్పాక్షిక విచారణ జరపాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులు న్యాయవాద వృత్తి స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామ్య హక్కులకు ముప్పుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

దాడులను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఐలు కమిటీలు, న్యాయవాదులు నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు; కార్యక్రమంలో బోల్లెపల్లి కుమార్, భువనగిరి జిల్లా అధ్యక్షుడు మోహన్ జగత్, నేహాల్, సీసా శ్రీనివాస్, శ్రీహరి, రాజశేఖర్ రెడ్డి, కిషన్, భాస్కరరెడ్డి, ఐలయ్య, మల్లేష్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇళ్ల నిర్మాణం, రెవెన్యూ, అటవీ శాఖల సమన్వయానికి పకడ్బందీ చర్యలు: కలెక్టర్ రాజర్షిషా

**సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాదు:** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలు, భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రెవెన్యూ, అటవీ, గృహ నిర్మాణ శాఖల మధ్య సమన్వయం పకడ్బందీగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, డివిజనల్ హౌసింగ్ ఇంజనీర్లు, తహశీల్దార్లు, అటవీ శాఖ అధికారులతో ఆయన సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో క్యాడ్స్టల్, నాన్-క్యాడ్స్టల్ రీ-సర్వేలను వేగవంతం చేయాలని, అటవీ ప్రాంతాల్లోని గ్రామాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అటవీ శాఖ అధికారులతో పూర్తి సమన్వయం చేసుకొని సంయుక్తంగా పర్యవేక్షించాలని సూచించారు.



ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా ఫారెస్ట్ ప్రాంతాల్లో లభించే నాణ్యమైన ఇసుకను నిబంధనల ప్రకారం వినియోగించుకునేలా డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు. ఆన్‌లైన్ ('మన ఇసుక మన వాహనం' - మీూ) ద్వారానే పూర్తిగా ఇసుక కేటాయింపులు జరుగుతున్నాయని వెల్లడించారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో కోర్ ఏరియాలలో పెండింగ్‌లో ఉన్న 533 ఇళ్ల నిర్మాణాలు, బఫర్ జోన్ సమస్యలు, హబిటేషన్ రైట్స్ అంశాలపై చర్చించి, అవసరమైతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉన్నత స్థాయికి నివేదిస్తామని స్పష్టం చేశారు. గృహ నిర్మాణాలు, రెవెన్యూ, ఫారెస్ట్ శాఖల అధికారులు పరస్పర సహకారంతో పనిచేసి లబ్ధిదారులకు సకాలంలో ఇళ్లు అందేలా క్షేత్రస్థాయిలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో ఐటీడీఏ పీవో మంద మకరందు, సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఇంచార్జి జిల్లా అటవీ శాఖ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రూ, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, భూ సర్వే కొలతల శాఖ ఏడి ప్రభాకర్, హౌసింగ్ పీడీ శంకర్, ఎఫ్డిఓలు ప్రథమేష్, అరవింద్, ఏవో వర్ణ, రెవెన్యూ, ఫారెస్ట్, హౌసింగ్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు నిలువెత్తు రూపం మన బెక్కెం వేణుగోపాల్ రెడ్డి మానవత్వం



- ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మందికి వైద్యం అందేలా కృషి.
- నిరుపేదలకు అండగా నిలుస్తూ భరోసా కల్పిస్తున్న మహామనీషి.
- పరోపకారార్థం మిదం శరీరం అన్న నానుడి వంటబట్టించుకున్న నేత.

**సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :** చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూరు గ్రామానికి చెందిన ప్రజాల నాయకుడు, ప్రజా సేవకుడు, మానవతమూర్తి, పిలిస్తే పలికే నాయకుడు, ఆపదలో ఉన్న వారికి ఎంతో స్వయంకృషితో వారి అవసరాలు తీర్చే వ్యక్తి, ఇతరులకు సహాయం చేసే సేవా గుణం, మానవసేవే మాధవ సేవ అనే నినాదాన్ని హృదయంలో నింపుకొని, ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న బెక్కెం వేణుగోపాల్ రెడ్డి సేవలు ఎందరికో ఆదర్శప్రాయం. సమాజంలో అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ఆయన అండగా నిలుస్తూ భరోసా కల్పిస్తున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతోమందికి వైద్యం అందేలా వారు చేస్తున్న కృషి అభినందనీయం. సీనియర్ కాంగ్రెస్ లీడర్, కాంగ్రెస్ పార్టీలో స్పోక్స్ పర్సన్ గా ఉంటూ తనకున్న పరిచయాలతో తన శక్తి మేర, అవసరమైన వారికి సహాయం చేస్తూ సాగిపోతున్నారు..

**ముఖ్యమైన సహాయ వివరాలు:**
బుక్కపురం మద్దిలేటి వనపర్తి జిల్లా
బుక్కాపురం మద్దిలేటి వనపర్తి జిల్లా, చినంబావి మండలం, వెల్లటూర్ గ్రామానికి చెందిన బుక్కాపురం మద్దిలేటి, గత కొంత కాలంగా మెదడు, నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. కర్నూలు తదితర ప్రైవేట్ ఆసుపత్రులలో ఎంత ఖర్చు చేసినా నయం కాకపోగా, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని బెక్కెం వేణుగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకురాగా.. వారు వెంటనే స్పందించి, నిమ్స్ వైద్యులతో మాట్లాడి ఆసుపత్రిలో అడ్మిట్ చేయించి చికిత్స ప్రారంభించారు. అంతే కాకుండా, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2,50,000/- ఎల్.ఓ.సి అంటే లెటర్ ఆఫ్ క్రెడిట్ (బ్యాంక్ హామీ పత్రం) మంజూరు చేయించి, నేరుగా అసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ఈ సహాయం పట్ల మద్దిలేటి కుటుంబ సభ్యులు వేణుగోపాల్ రెడ్డికి, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ఇ. గోవిందమ్మ (నాగర్ కర్నూల్ జిల్లా):**
కొల్లాపూర్ మండలం, చుక్కాయిపల్లి గ్రామానికి చెందిన గోవిందమ్మ (భర్త: వెంకటస్వామి) మోకాళ్ల నొప్పుల సమస్యతో బాధపడుతుండగా.. వారి వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 2,00,000/-, ఎల్.ఓ.సి. ఇప్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.

**ఎం. రాజు (మేడ్చల్ జిల్లా):**
మేడ్చల్ జిల్లా, కాప్రా, కుషాయిగూడకు చెందిన ఎం. రాజు, వెన్నెముక, తీవ్ర నరాల సమస్యతో బాధపడుతూ ప్రైవేట్ అసుపత్రుల చుట్టూ తిరిగి ఆర్థికంగా నష్టపోయారు. బాధితుని కుటుంబ సభ్యులు వేణుగోపాల్ రెడ్డిని సంప్రదించగా.. వారు మానవతా దృక్పథంతో స్పందించి, సీఎం సహాయ విధి ద్వారా రూ. 2,50,000/- ఆర్థిక సహాయం అందేలా కృషి చేశారు. కేవలం ఆర్థిక సహాయమే కాకుండా, నిమ్స్ వైద్య బృందంతో స్వయంగా మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా అండగా నిలిచారు. ప్రజాహితం కోసం నిరంతరం పరితపించే ఆయన అడుగులకు దేవుని ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని, ప్రజలకు మరింత విస్తృతంగా సేవ చేసే అవకాశం కలగాలని పలువురు అకాంక్షిస్తున్నారు..

## ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అన్యాయంపై సర్పంచుల ధర్నా.





**సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు । అక్టోబర్ 8.** యాదాద్రి భువనగిరి జిల్లా.

భువనగిరి కలెక్టర్ కార్యాలయం వద్ద ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో జరుగుతున్న పక్షపాతం, అన్యాయం, అక్రమాలను నిరసిస్తూ సర్పంచుల పోరం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, భువనగిరి మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జక్క రాఘవేందర్ రెడ్డి, వలిగొండ సర్పంచుల పోరం అధ్యక్షురాలు పనుమటి మమత నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ మండలాల సర్పంచుల పోరం అధ్యక్షులు ఆందోళనలో పాల్గొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించాలని, రాజకీయ పక్షపాతం లేకుండా పారదర్శకంగా కేటాయింపులు చేపట్టాలని, గ్రామసభల ద్వారా అర్హులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అడ్మినిస్ట్రేటివ్ కలెక్టర్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేసి, అన్యాయానికి గురైన అర్హులకు న్యాయం చేయాలని కోరారు. పేదలకు న్యాయం జరిగే వరకు వివిధ రూపాల్లో పోరాటం కొనసాగిస్తామని సర్పంచుల పోరం నాయకులు స్పష్టం చేశారు; కార్యక్రమంలో పలువురు సర్పంచులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కోటి ఆదినారాయణ చిత్రపటానికి నివాళులర్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం



**మధిర అక్టోబర్ 8(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర టీచర్స్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్లూరి హరీష్ బాబు తాత కోటి ఆదినారాయణ వృద్ధాప్యంతో ఇటీవల మృతి చెందారు. గురువారం నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కోటి ఆదినారాయణ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యదేవర కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిపాకలో నిరుపేద కుటుంబానికి రాములు గౌడ్ ఆర్థిక సాయం



**సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు । అక్టోబర్ 8:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామానికి చెందిన నిరుపేద ఉండాడి ఎల్లమ్మ అకాల మరణం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ౯ూ ఫౌండేషన్ అధినేత పులిపలుపుల రాములు గౌడ్ సంతాపం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న వెంటనే మొగిలిపాకకు చేరుకున్న ఆయన మృతురాలి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిరుపేద కుటుంబ పరిస్థితిని గుర్తించి అంత్యక్రియల అత్యవసర ఖర్చుల కోసం రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలిచిన రాములు గౌడ్‌కు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మామిడి సత్తిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బు ఎల్లయ్య గౌడ్, మహంకాళి సిద్దయ్య చారి, యాస అంజిరెడ్డి తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

## టీబీ ముక్త్ భరత్ అభియాన్ కార్యక్రమం లో సర్పంచ్



**అక్టోబర్ 08, సీ కే న్యూస్ చేగుంట** :మెదక్ కలెక్టరేట్‌లో నిర్వహించిన 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. 2030 నాటికి క్షయ రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పంతో డీఆర్వో అంబాదాస్ రాజేశ్వర్‌తో కలిసి ఆమె కూడా టీబీ నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ స్థాయిలో టీబీపై విస్తృత అవగాహన కల్పించి, బాధితులకు అండగా నిలవడానికి పంచాయతీ పాలకవర్గం తరపున పూర్తి సహకారం అందిస్తామని ఆమె తెలిపారు.

## మాజీ జెడ్పిటిసి ముధం శ్రీను ను పరమర్శించిన, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు,




అక్టోబర్ 08 సీ కే న్యూస్ చేగుంట:చేగుంట మండలం పెద్దశివనుర్ గ్రామంలోనీ చేగుంట మండల్ బిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి ముద్ధం శ్రీనివాస్ తండ్రి, మరియు అన్నం కుమార్ తండ్రి మరణించిన విషయం తెలుసుకునీ వారిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఈ కార్యక్రమంలో చేగుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ముజామిల్, అన్నం ఆంజనేయులు, మండల్ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్ మహేష్, నగేష్ గుప్త, అంజా గౌడ్, జగన్ గౌడ్, పాల్గొన్నారు.

## మృతురాలి భౌతికకాయానికి నివాళు లర్పించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం మాచర్ల గ్రామంలో గుడిసె కురుపమ్మ అనారోగ్యంతో మృతి చెందింది....విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి, ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు....వీరి వెంట,సర్పంచు సాకి డేవిడ్, నీలకంతప్ప,లోకేష్,శివప్ప,సామెలు, గోవిందు, రాజు, గోపాల్, వీరేష్,నరసింహులు,మరియు నాయకులు తదితరులు ఉన్నారు...

## హైదరాబాదులో జరిగిన జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైన మధిర స్విమింగ్ అసోసియేషన్ సభ్యులు జనగాం వెంకన్న




మధిర అక్టోబర్ 8(సికె న్యూస్)ప్రతినిధి.మధిర అక్టోబర్ 7 వ తారీకు 8వ తారీకు రోజున ఎల్బీ స్టేడియం హైదరాబాద్ నందు జరిగిన స్విమ్మింగ్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుండి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ 2026 27 సంవత్సరానికి గాను జరిగిన పోటీలలో మధిర స్విమ్మింగ్ అసోసియేషన్ సభ్యులు జనగాం వెంకన్న 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ విభాగం నందు ప్రథమ స్థానం మరియు బ్రెస్ట్ స్ట్రోక్ 50 మీటర్లు 100 మీటర్ల నందు ప్రథమ స్థానంలో జాతీయ పోటీలకు ఎన్నికయ్యారు
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జరుగు పోటీలు లో పాల్గొన్న మూడు ఈవెంట్స్ లో ప్రథమ స్థానం సాధించిన జనగాం వెంకన్న ఈ సందర్భంగా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మరియు సభ్యులు జనగాం వెంకన్న కి శుభాకాంక్షలు అందజేశారు జాతీయ స్థాయి పోటీలలో కూడా పథకాలు సాధించి దిగ్విజయంగా తిరిగి రావాలని కోరుకుంటూ మధిర స్విమ్మర్స్ అసోసియేషన్

# 9వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల
పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజాపాలన: ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
ఈరోజు గద్వాల పట్టణంలోని 9వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తికావడంతో నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరై
ఇందిరమ్మ ఇండ్లు మంజూరు లబ్ధిదారుడు రెహ్మాన్ వాలి నూతన ఇంటిని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకలు అందజేశారు .
అనంతరం లబ్ధిదారులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ని శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. .
ఎమ్మెల్యే మాట్లాడుతూ.....
పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు విడతల వారీగా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో తొలి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అనేక ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.



ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామలింగేశ్వర కాంప్లే మాజీ ఎంపీపీ విజయ్, మాజీ కౌన్సిలర్ ఇసాక్, నాయకులు రామకృష్ణ, శ్రీనివాస్ యాదవ్, నారాయణరెడ్డి, నాగేష్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి కోసం తండ్రిని హతమార్చిన కుమారుడు



**భూమిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయాలని ఒత్తిడి..**
**బండరాయితో కొట్టి దారుణ హత్య**
**షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు- దర్యాప్తు**
**షాద్‌నగర్ పట్టణ సిఐ సీతారాం వెల్లడి**

షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 08 : రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని దుసకల్ గ్రామంలో ఆస్తి విషయంలో తండ్రితో తరచూ గొడవపడుతూ, భూమిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయాలని ఒత్తిడి చేసిన కుమారుడు తండ్రిని బండరాయితో కొట్టి హతమార్చిన ఘటన ఫరూఖ్‌నగర్ మండలం దూసకల్ గ్రామంలో చోటుచేసుకుంది. షాద్‌నగర్ పట్టణ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. దూసకల్ గ్రామానికి చెందిన బాగం పోశయ్య (70) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఆయనకు భార్య అంజమ్మ (60), కుమారుడు బాగం నర్సింహులు (39) ఉన్నారు. ఈ నెల 8వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఆస్తి విషయంలో తండ్రి పోశయ్యతో కుమారుడు నర్సింహులు గొడవకు దిగినట్లు పోలీసులు తెలిపారు. తనకు ఉన్న రెండు ఎకరాల భూమిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయాలని నర్సింహులు తండ్రిపై ఒత్తిడి చేసినట్లు పేర్కొన్నారు. అందుకు తండ్రి నిరాకరించడంతో కోపోద్రిక్తుడైన నర్సింహులు బండరాయితో తండ్రి తలపై కొట్టి తీవ్రంగా గాయపరిచినట్లు తెలిపారు.తీవ్ర గాయాలపాలైన పోశయ్యను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు సీఐ సీతారాం తెలిపారు. ఈ ఘటనపై మృతుడి భార్య అంజమ్మ ఫిర్యాదు మేరకు షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం, నర్సింహులు గతంలోనూ తండ్రితో ఆస్తి విషయంలో గొడవపడేవాడని, తండ్రి వద్ద ఉన్న భూమిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయాలని తరచూ ఒత్తిడి చేసేవాడని తెలిపారు. ఈ క్రమంలోనే ఈ హత్య జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైనట్లు పోలీసులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలాన్ని,పోలీసులు పరిశీలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకుని,దర్యాప్తు,కొనసాగిస్తున్నట్లు సీఐ సీతారాం తెలిపారు.

## మధిర బ్యూటీషియన్ శిరీషకు జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి ...



మధిర అక్టోబర్ 8(సికె న్యూస్)ప్రతినిధి.మధిరకు చెందిన బ్యూటీషియన్ చీదిరాల శిరీష జాతీయ స్థాయి బ్రైడల్ మేకప్ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించారు. హైదరాబాద్‌లో ఈ నెల 6న హెయిర్ అండ్ బ్యూటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో దేశవ్యాప్తంగా 300 మందికి పైగా బ్యూటీషియన్లు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా మధిర మండలం సిరిపురం గ్రామానికి చెందిన శిరీష ప్రథమ స్థానంలో నిలిచారు. గత ఏడాది జరిగిన పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించిన ఆమె, ఈ ఏడాది ప్రథమ బహుమతి సాధించడం విశేషం. ఏఐబీహెచ్ఏ అధ్యక్షురాలు హమీదా రసూల్ శిరీషకు షీల్డ్, ధ్రువపత్రం, మేకప్ కిట్‌ను అందజేశారు. మధిరలోని ఆర్వీ కాంప్లెక్స్‌లో సిరి బ్యూటీ పార్లర్ నిర్వహిస్తూ జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన శిరీషను పలువురు ప్రముఖులు అభినందించారు.

## రెడ్ క్రాస్ ఎన్నికలో గెలిచినందుకు ఆత్మీయ సన్మానం



సికె.న్యూస్ టౌన్ ఆదిలాబాద్ బోథ్ మండల కేంద్రం కి చెందిన మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మాసం అనిల్ కుమార్ ఇటీవలే జరిగిన రెడ్ క్రాస్ ఎన్నికలో బారి మెజార్టీ తో గెలిచి వీజ మెంబర్ గా ఎన్నిక అయినందుకు ఎంపీ క్యాంప్ కార్యాలయం లో ఆత్మీయ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ గారు మాట్లాడుతూ ఇలాగే సమాజ సేవలో ముందు ఉండాలి అని రెడ్ క్రాస్ లో లైఫ్ మెంబర్ సభ్యత్వం అందరూ తీసుకొనేల కృషి చెయ్యాలి అని తెలిపారు నా వంతు సహాయ సహకారం ఎల్లపుడు ఉంటది అని తెలిపారు అలాగే సమాజ సేవలో యువత ముందు రావాలి అని కోరారు

# సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ 5వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

**జీవో 641 ను వెంటనే రద్దు చేయాల్సిందే**
**తరలివచ్చిన మహిళలు.. పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిక**

షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 08 :డంపింగ్ యార్డు ఏర్పాటుకు జారీ చేసిన జీవో 641ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్ధాపూర్ పరిరక్షణ జేఏసీ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం ఐదో రోజుకు చేరుకున్నాయి. గత ఐదు రోజులుగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఐదో రోజు దీక్షా శిబిరానికి స్థానిక మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జేఏసీ ప్రతినిధులు ఒడ్డె బాలయ్య, బిచ్యా నాయక్, నరేందర్ రెడ్డి, నగేష్ నాయక్ మాట్లాడుతూ.. ఈ ఉద్యమం ఏ ఒక్క వర్గానికో, రాజకీయ పార్టీకో సంబంధించింది కాదని, గ్రామాస్తిత్వం, పర్యావరణం, భావితరాల భవిష్యత్తు కోసం చేస్తున్న ప్రజా పోరాటమని స్పష్టం చేశారు. మహిళలు కూడా స్వచ్ఛందంగా ఉద్యమ బాట పట్టారంటే సమస్య తీవ్రతను ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా బలవంతంగా డంపింగ్ యార్డును రుద్దే ప్రయత్నం మానుకోవాలని, జీవో 641ను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని వారు తేల్చిచెప్పారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కో-కన్వీనర్లు బిచ్యా నాయక్, నగేష్ నాయక్, మాజీ సర్పంచ్ తుల్చామ్మ, మహిళా సంఘాల ప్రతినిధులు కుర్మిలమ్మ, ఎల్లారం లేచామామ్మ, గోవిందమ్మ, సమీనా ఖాన్, లోకేశ్వరి, లింగమ్మ, ఇందిరమ్మ, భూపతి పద్మ, యాచారం చంద్రమ్మ, గానోజ్ ఉమా చిట్టి, బాబురాజ్ నాయక్, మోహన్ నాయక్, వైఎం తండా మాజీ సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు రమేష్ నాయక్, రాము నాయక్, రాజు నాయక్, నవీన్, నజీర్, చరణ్ పాల్గొన్నారు. అలాగే జేఏసీ కో-ఛైర్మన్ ఒడ్డె బాలయ్య, నరేందర్ రెడ్డి, ఎల్లారం రాజేందర్ రెడ్డి, శ్రీధర్ చారి, శివ తదితరులు పాల్గొన్నారు.



# రాత్రి అయితే డంపింగ్ వాసనతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు

- **పగలైతే చెత్త కుప్పల దుర్వాసనతో నరకయాతన**
- **మారుతి నగర్ లో చెత్తకుప్పల్ని తక్షణమే తొలగించాలని కాలనీ అధ్యక్షులు బూడిద వెంకటేష్ డిమాండ్**

సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :జోహార్ నగర్ చంద్రపూర్ కాలనీ -2 పరిధిలోని మారుతి నగర్ లో పారిశుధ్య సమస్య తీవ్రంగా మారింది కాలనీలో ఎక్కడ చూసినా చెత్తాచెదారం కుప్పలు కుప్పలుగా పేరుకుపోవడంతో స్థానికులు తీవ్ర బాటసారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు చెత్త నుంచి వెలబడుతున్న దుర్వాసనతో పాటు మురుగు పేరుకుపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు చెత్తకుప్పల వద్ద వీధి కుక్కల గుంపులుగా.సంచరిస్తుండడంతో ప్రజలు ముఖ్యంగా చిన్నారులు ఇళ్ల నుంచి బయటికి రావాలంటే భయపడుతున్న పరిస్థితి నెలకొంది పారిశుద్ధ సమస్యతో అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ సమస్యపై మున్సిపల్ అధికారులకి కమీషనర్ కు పలుసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని స్థానికులు తెలిపారు అధికారులు వెంటనే స్పందించి చెత్తను తొలగించడంతో పాటు వీధి కుక్కల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు ఈ సందర్భంగా స్థానిక నాయకుడు బూడిద వెంకటేష్ మాట్లాడుతూ మారుతి నగర్ లో పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని డిమాండ్ చేశారు దుర్వాసనతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు చెత్త నుంచి వస్తున్న దుర్వాసనతో ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి ఏర్పడింది రాత్రి అయితే డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే వాసన పగల మొత్తం ఈ చెత్తకుప్పల వాసనతో ప్రజలు నానా నరకయాతన అనుభవిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్తను తొలగించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతోపాటు వీధి కుక్కల సమస్యను పరిశీలించాలని కోరారు ఈ కార్యక్రమంలో మంజుల, హేమావతి, చంద్రకళ, మీనాక్షి, సరస్వతి, శంకరమ్మ, సురేష్ రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు




## స్థానిక సంస్థల ఎన్నికల పై ఎమ్మెల్యే దగ్గుపాటి కీలక భేటీ.

- టిడిపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడితో ఎమ్మెల్యే సమావేశం.
- పల్లా శ్రీనివాసరావు గారితో పలు అంశాల పై చర్చించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.







**అనంతపురం, సి కె న్యూస్ ప్రతినిధి** స్థానిక సంస్థల ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజయవాడలో కీలక నాయకులతో సమావేశమయ్యారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ను, రాష్ట్ర మంత్రి సవిత, సహచర ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాల పై రాష్ట్ర అధ్యక్షుడి తో ఎమ్మెల్యేలు సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు తో అనంతపురం నియోజకవర్గంలో పార్టీ పరంగా ఉన్న తాజా రాజకీయ పరిస్థితులు, స్థానికంగా నెలకొన్న పరిణామాలు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, తీసుకోవాల్సిన చర్యల పై ప్రధానంగా చర్చించారు. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడం, నాయకులు, కార్యకర్తలు మరింత సమన్వయంతో ప్రజల్లోకి వెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేయడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులను పూర్తి స్థాయిలో సమాయత్తం చేయడం వంటి అంశాల పై రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు కీలక దిశానిర్దేశం చేశారని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. అనంతపురం స్థానిక సంస్థల ఎన్నికలలో మేయర్, మున్సిపాలిటీ స్థానాలతో పాటు పంచాయతీల్లోనూ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## విశాఖలో భారీ డ్రగ్స్ పట్టివేత - ముగ్గురు అరెస్ట్.



**విశాఖపట్నం, సి కె న్యూస్ ప్రతినిధి** విశాఖ నగరంలో పోలీసులు భారీగా మత్తు పదార్థాలను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. గురువారం సాయంత్రం త్రీ టౌన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని ఈస్ట్ పాయింట్ కాలనీ, చినవాల్తేరులో బుధవారం తనిఖీలు నిర్వహించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం క్రైమ్ నంబర్ 157/2026 కింద ఎన్డీపీఎస్ చట్టం 22(సి), 20(బి)(ఐఐ)(సి) రెడ్ విత్ 8(సి) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అరెస్ట్ అయిన వారిలో అనకాపల్లి జిల్లా, అచ్చుతాపురం మండలం, ఎర్రవరం గ్రామానికి చెందిన అద్దేపల్లి మధు (26), గాజువాక పెదగంట్యాడ బీసీ రోడ్డుకు చెందిన పట్నాల వెంకట శివప్రసాద్ (28), గాజువాక శ్రీనగర్ అఫీషియల్ కాలనీకి చెందిన తిప్పల విద్యాసాగర్ (31) ఉన్నారు. నిందితుల నుండి పోలీసులు భారీగా ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. మొదటి నిందితుడి నుండి 1 కిలో హాష్ ఆయిల్, ఏపీ40 ఎల్యూ 7743 నంబర్ గల బాలెనో కారు, రూ.10 వేల నగదు, 2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. రెండవ నిందితుడి నుండి 20 గ్రాముల ఎండీఎంఏ, రూ.10 వేల నగదు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ఈ మీడియా సమావేశంలో ఈస్ట్ ఏసిపి లక్ష్మణ మూర్తి, 3 టౌన్ సిఐ ఎల్.అప్పల నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన వారు ఎవరిని కూడా ఓటరుగా నమోదు కాకుండా విడిచిపెట్టకూడదు.

ఎం గౌతమి ఓటర్ జాబితా పరిశీలకులు వెల్లడి.





**అనకాపల్లి, సి కె న్యూస్ ప్రతినిధి** ఓటర్ల జాబితా పరిశీలకులు గురువారం జిల్లాలో పాయకరావుపేట, యలమంచిలి, చోడవరం నియోజకవర్గాలలో పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు నమోదుకు, తొలగింపునకు, చిరునామా మార్పుకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అందరు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లకు, అసిస్టెంట్ ఎలెక్టోరల్ ఆఫీసర్లకు పలు సూచనలు జారీ చేయడం జరిగింది. అర్హత కలిగిన వారు ఎవరూ కూడా ఓటరుగా నమోదు కాకుండా విడిచిపెట్టకూడదని ఆదేశించారు. పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి ఓటర్ల జాబితాలను కూడా పరిశీలించడం జరిగింది. బూత్ స్థాయి అధికారులు అందరూ ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాలను తిరిగి పునః పరిశీలించాలని ఆదేశించారు.

# 5లక్షల రూపాయలు గ్యారంటీ లెటర్ ను అందజేసిన గద్వాల ఎమ్మెల్యే



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** : ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గట్టు మండలం మాచర్ల గ్రామానికి చెందిన బోయ వెంకటేష్ గా/శీ కేశవన్న కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 5లక్షల రూపాయలు గ్యారంటీ లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి నాయకులు అలీ, రాజాగౌడ్, ఆనంద్, అంజనేయులు, కృష్ణ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.బి.పల్లి వద్ద రోడ్డు ప్రమాదం: ద్విచక్రవాహనం అదుపుతప్పి వ్యక్తి దుర్మరణం



మండల పరిధిలోని ఎస్.బి.పల్లి ప్రమాదకర మూలమలుపు వద్ద గురువారం రాత్రి చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం పాలయ్యారు.

పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ఇన్మల్ నర్వ గ్రామానికి చెందిన గొడుగు నరసింహ వ్యక్తిగత పని నిమిత్తం ఎస్.బి.పల్లి నుంచి కొత్తూరు వైపు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. మార్గమధ్యంలో ఎస్.బి.పల్లి సమీపంలోని ప్రమాదకర మలుపు వద్దకు చేరుకోగానే వాహనం అదుపుతప్పి తీవ్ర వేగంతో కిందపడిపోయింది. ఈ ఘటనలో తలకు బలమైన గాయం కావడంతో నరసింహ ఘటనా స్థలంలోనే మృతి చెందారు.

సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు.

# టీబీ రహిత గ్రామంగా లింగరాజుపల్లి



**సీకే న్యూస్ --** వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు । అక్టోబర్ 8: యాదాద్రి భువనగిరి జిల్లాలోని లింగరాజుపల్లి గ్రామ పంచాయతీని టీబీ (క్షయవ్యాధి) రహిత గ్రామ పంచాయతీగా ప్రకటించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడిగే లింగస్వామి, మండల పీూా, గ్రామ పంచాయతీ సెక్రటరీ కలిసి సిల్వర్ అవార్డును అందుకున్నారు. గ్రామంలో క్షయవ్యాధి నివారణ, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేపట్టిన కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. టీబీ రహిత గ్రామంగా గుర్తింపు పొందడం గ్రామ ప్రజలకు గర్వకారణమని సర్పంచ్ తెలిపారు. గ్రామాన్ని ఆరోగ్య పరంగా మరింత ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు.

## జిల్లాలో స్థానిక సంస్థలు, పురపాలక ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి.

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్.







**అనకాపల్లి, సి కె న్యూస్ ప్రతినిధి** జిల్లాలో స్థానిక సంస్థలు, పురపాలక ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు, నిబంధనలకు అనుగుణంగా రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. గురువారం ఉదయం అమరావతి లోని ఏపీ ఎలక్షన్ కమీషన్ కార్యాలయం నుంచి స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత పై జిల్లా కలెక్టర్ లు, ఎస్పీలు, ఆయా శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్షన్ కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ ఐఏఎస్ (రిటైర్డ్) సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, తదితరులు పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా పరిధిలో స్థానిక సంస్థలు, పురపాలక ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు, నిబంధనలకు అనుగుణంగా రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయ్యాయని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్షన్ కమిషనర్ నకు, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. అనకాపల్లి జిల్లా పరిధిలో రెండు మున్సిపాలిటీలతో పాటు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) పరిధి లోని 9 వ జోన్ విస్తరించి ఉందని పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ (లోకల్ బాడీస్) స్థానిక సంస్థలకు సంబంధించి రిజర్వేషన్ల ఖరారు వరకు ఉన్న అన్ని మార్గదర్శకాలను పూర్తి చేసినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) నియామకానికి సంబంధించిన ఆర్డర్లు జారీ అయ్యాయని, సంబంధిత అధికారి త్వరలోనే బాధ్యతలు స్వీకరిస్తారని వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సద్ధంగా ఉందని, ఎలాంటి సమస్యలు ఎదురైనా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్షన్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి తక్షణ చర్యలు చేపడతామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, జడ్పి డిప్యూటీ సిఈఓ సందీప్, మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ....పంచాయతీ రాజ్ పనులకు సంబంధించి నిర్దేశించిన సమయానికి గ్రౌండింగ్ పనులు పూర్తి చేయాలని, మాస్టర్ రోల్స్ సరిగ్గా జనరేట్ అవ్వాలని ఆదేశించారు. గత సర్పంచ్, వార్డు మెంబర్ల రిజర్వేషన్ల జాబితాలను రీవర్క్ చేసి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో లేదా రిజర్వేషన్ల రూపకల్పనలో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని, నిబంధనలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. జిల్లా లోని 6,333 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి సాధారణ, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను రేపటికల్లా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గత 5 సంవత్సరాలలో పోలింగ్ సమయంలో తలెత్తిన సమస్యలు, గొడవల వివరాలను స్థానిక సి.ఐ, ఎం.ఆర్.ఓ లతో కలిసి సమగ్రంగా సమీక్షించాలని తెలిపారు. సరైన వర్గీకరణ ద్వారానే సీసీటీవీల ఏర్పాటు, వీడియోగ్రఫీ, ఎస్పీ ఆధ్వర్యంలో బందోబస్తు, బలగాల మోహరింపు పక్కాగా ప్రణాళిక రచన చేయవచ్చని స్పష్టం చేశారు. గతం (గత ఎన్నికల) వివరాలను, నిబంధనలను సక్రమంగా తనిఖీ చేసి, నిపుణుల సలహాలతో రిజర్వేషన్ల జాబితా డ్రాఫ్ట్‌ను సిద్ధం చేసి అధికారులకు పంపాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్ అధికారులతో కలిసి చర్చించి సాధారణ, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల తుది జాబితాను సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ అత్యంత పవిత్ర మైనదని, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిబంధనలకు కట్టుబడి విధులు నిర్వహించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా మాట్లాడుతూ...గత ఎన్నికల పరిస్థితి ఇప్పుడు పూర్తిగా మారిపోయినందున, ఎస్హెచ్ఓ లతో కలిసి పోలింగ్ కేంద్రాలను పునఃపరిశీలించి సాధారణ, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక కేంద్రాలుగా వర్గీకరించాలని సూచించారు. పరిమితంగా ఉన్న పోలీసు బలగాలను సమర్థవంతంగా ఉపయోగించు కోవాలని తెలిపారు. భద్రత దృష్ట్యా పోలింగ్ కేంద్రాలకు కాంపౌండ్ వాల్స్ కచ్చితంగా ఉండేలా చూడాలని, అవసర మైన చోట్ల తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరారు. సమస్యాత్మక కేంద్రాలలో నేరుగా కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించేలా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని తెలిపారు. పోలింగ్ రోజున ఓటర్లు ఇబ్బంది పడకుండా తాగునీరు, మరుగుదొడ్లు వంటి ప్రాథమిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, సమన్వయంతో పనిచేసి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సందీప్, మున్సిపల్ కమిషనర్లు రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.